
కథ

బొంబాయి నగరంలోని జనసమ్మర్దంనుండి విముక్తి పొందడానికి నేనూ, రాజన్ మలబార్ హిల్స్‌ను ఆశ్రయించాం. అలావెళ్లి అక్కడి హ్యాంగింగ్ గార్డెన్స్‌లోని ఓ అందమైన ప్రదేశంలో కూర్చున్నాం. వర్షాకాలం ప్రారంభంలో పగటిపూట దృశ్యాలు అక్కడ అందంగా ఉంటాయి. బంగారంలా మెరిసే పూలతో నిండిన అడవి చెట్లతో వాతావరణం ఆహ్లాదంగా ఉంది. బంగారువన్నెగల పిట్టలా ఎండ వాటిమీద వాలింది. కొంతసేపు మేము ఆకాశంలోని రంగుల్నీ, దూరంగా అగుపిస్తున్న సముద్రాన్నీ చూస్తూ మౌనంగా ఉండిపోయాం. అంతలో తూర్పువైపున ఉన్న బెంచిమీదకి ఒక స్త్రీ, పురుషుడు వచ్చి కూర్చున్నారు. వాళ్లు గుజరాతీలు. అతడు వృద్ధుడు, అంధుడు. ఆమె యౌవనంలో ఉంది. అతని చెయ్యి పట్టుకుని కూర్చోబెట్టింది.



# ప్రేమికులు

## — ఉలాపు బాలకేశవులు

నేను రాజన్‌తో "వీళ్లను చూస్తున్నావా? వాళ్లు రోజూ ఇక్కడకు వస్తారు. నేను రెండు సంవత్సరాల కిందట మొదటిసారి ఈ తోట చూడడానికి వచ్చాను. అప్పుడుకూడా వీళ్లను ఇక్కడ కూర్చుని ఉండగా చూశాను."

"వీళ్లిద్దరూ తండ్రీ కూతుళ్లు కావచ్చు" అన్నాడు రాజన్.

"అలాగే కనిపిస్తారు. కానీ అసలు సంగతి వేరు. వీళ్లిద్దరూ భార్యాభర్తలు. అదంతా ఒక పెద్ద ప్రేమకథ."

"అయితే చెప్పు" అన్నాడు రాజన్ నా భుజంమీద చెయ్యివేస్తూ.

"అతను ఒక డ్రాయింగ్ స్కూల్‌లో ఉపాధ్యాయుడు. బ్రాహ్మణ కులానికి చెందినవాడు. ఆమె ఆ స్కూల్‌లో విద్యార్థిని. ఆమె అస్పృశ్య కులానికి చెందిన ఒక ధనికుని కూతురు. ఈ డ్రాయింగ్ మాస్టరుకు ఆ అమ్మాయి అంటే ప్రత్యేకాభిమానం. అతను అందమైన చిత్రాలు గీసి ఆమెకు ఇచ్చేవాడు. చిత్రకళ నేర్పేవాడు. పదహారు సంవత్సరాలు వచ్చేటప్పటికి ఆమె ఇంటర్‌కు వచ్చింది. డ్రాయింగ్ మాస్టర్ అభిమానం ప్రేమగా మారింది. ఆ అమ్మాయి మనసులో చిన్నతనంనుంచీ డ్రాయింగ్ మాస్టరు మీద గౌరవం, ప్రేమ ఉండడంవల్ల అతణ్ణి పెళ్లి చేసుకోవడానికి తయారైంది. ఈ వివాహం వల్ల రెండు కులాల వాళ్లలోనూ కలకలం చెలరేగింది. అతన్ని బ్రాహ్మణ కులంనుంచి వెలివేశారు. అతను ఒక గది అద్దెకు తీసుకుని తన భార్యతో కాపురం పెట్టాడు. వివాహమైన ఆరు మాసాలకు అతనికి భయంకరమైన మశూచివ్యాధి సోకింది. అతని రెండు కళ్లూ పోయాయి. ఉద్యోగం పోయింది. కానీ ఆమెమాత్రం అతన్ని విడిచిపెట్టలేదు. తండ్రి ఆమెను తన దగ్గరకు రమ్మన్నాడు. కానీ ఆమె అంగీకరించలేదు. ఈ విధంగా పన్నెండు సంవత్సరాలుగా ఆ దంపతులు పేదరికంలోనే సంతృప్తికరమైన జీవితం గడుపుతున్నారు. అతనికి వాళ్ల ఊరునుండి కొంత డబ్బు వచ్చేది. ఆమె పిల్లలకు ట్యూషన్లు చెప్పి, బట్టలు కుట్టి, కాగితం పూలు అమ్మి సంపాదించేది. ఆమె కోరుకుంటే ఇప్పటికీ మంచి భర్త దొరుకుతాడు. ఇంకా ఆమె అందం, యౌవనం చెక్కుచెదరలేదు. కానీ ఆమె ఈ తలపండిన గుడ్డివాడికి సేవచేస్తూ కాలం గడపడానికే నిశ్చయించుకుంది. ఆమె తండ్రి భవంతి తలుపులు ఆమెకోసం ఈనాటికీ తెరుచుకునే ఉన్నాయి. కానీ ఆమె పేదరికంలోనే ఉండదలచుకుంది. నిజమైన ప్రేమ అంటే ఇదే."

రాజన్ నా మాటలు విని జవాబు చెప్పకుండా చాలాసేపు మౌనంగా ఉండిపోయాడు. కొంతసేపటి తర్వాత "నేనుమాత్రం

అలాగని అనుకోను" అన్నాడు.

నేను ఆశ్చర్యంతో రాజన్ ముఖంవంక చూస్తూ "ఇది ప్రేమ కాకపోతే మరేమిటి?" అన్నాను.

"ఇది స్వార్థం, త్యాగం, ప్రతీకారం. వీటిలో ఏదో ఒకటికానీ వీటన్నిటి పరిణామం కానీ కావచ్చు. నేను చెప్పబోయేది స్త్రీ ప్రేమ గురించే. ప్రేమ స్వార్థానికి అందమైన మారు పేరు మాత్రమే."

"నీ బుద్ధికి తోచింది నువ్వు చెబుతున్నావు. గుడ్డివాడితో కలిసి ఉండడంలో ఆమె స్వార్థం ఏముంటుంది?"

"స్వార్థం కాకపోతే ప్రతీకారం కావచ్చు. సమాజంమీద ప్రతీకారం. అందమైన మగవాళ్లను చూసినప్పుడు ఆమె అంతరంగంలో మధురమైన కోర్కెలు చెలరేగవని నువ్వు చెప్పగలవా? ఆమె ప్రేమవల్ల కాకుండా తన ఆత్మసంతృప్తికోసం గుడ్డివాడికి సేవ చేస్తుండవచ్చు. తన గాఢమైన ప్రేమద్వారా ఆమె సమాజంమీద ప్రతీకారం తీర్చుకుంటుండవచ్చు. సమాజంతో పోట్లాడి విజయం సాధించిన లేదా సమాజాన్ని మోసంచేసిన స్త్రీ కథ చెప్తాను. ఆమె కథ కూడా ఇలాంటిదే."

"ఐదు సంవత్సరాల కిందట నేను ఆస్పత్రి పక్కన ఉన్న ఒక పాత బిల్డింగ్‌లో ఉండేవాడిని. నా పక్కగదిలో భార్యాభర్తలు ఉండేవారు. భర్త అంధుడు. ముసలివాడు. అందవిహీనుడు మాత్రం కాడు. అందంగా ఆరోగ్యంగా ఉండేవాడు. భార్య సన్నగా పల్లెటూరి దానిలా ఉండేది. వాళ్లు ఉత్తరప్రదేశ్‌కు చెందినవాళ్లు. వాళ్ల ప్రేమకథ ఆ బిల్డింగ్‌లో వాళ్లందరికీ తెలుసు. అతని పేరు మహమ్మద్ హక్. చాలా బీదవాడు. విద్యార్థి దశనుంచి అతను సలీమాను ప్రేమించాడు. విజ్ఞానశాస్త్రంలో ఉన్న అభిరుచివల్ల పేదరికాన్ని అనుభవిస్తూనే కష్టపడి బిఎస్సీ పాసయ్యాడు. ఇంగ్లండ్‌లో ఉన్నత విద్యను అభ్యసించడానికి స్కాలర్‌షిప్ దొరికింది. మూడు సంవత్సరాలు లండన్‌లో ఉన్నాడు. విజ్ఞానశాస్త్రంలో ఉన్నత డిగ్రీ సంపాదించి స్వదేశానికి తిరిగివచ్చాడు. అతను కోరుకుంటే సులభంగా ఏ కాలేజీలోనైనా ఉద్యోగం దొరికేది. కానీ అందుకు అతను ప్రయత్నించలేదు. అతను సొంతంగా ప్రయోగశాలను స్థాపించాడు. బొగ్గునుంచి వజ్రం తయారుచేసేందుకు ప్రయత్నించసాగాడు. కానీ ఆర్థిక ఇబ్బందుల వల్ల అతని పరిశోధన కొనసాగలేదు. తన పరిశోధనకు ఆర్థిక సహాయం చేసిన వారికి పరిశోధన సఫలమైన అనంతరం లక్షలు లాభం వస్తుందని ప్రకటించాడు. కాని ఈ పిచ్చిపనికి డబ్బు వృథా చేయడానికి ధనికులెవ్వరూ ముందుకు రాలేదు. అలాంటి పరిస్థితిలో అతని సహాధ్యాయిని మెహర్‌బేగం ఒక షరతుతో ముందుకువచ్చింది. తనను పెళ్లి చేసుకుంటే తన తండ్రి నుంచి పరిశోధనకు కావలసినంత ధనసహాయం లభిస్తుందని చెప్పింది. మెహర్ ఒక జమీందార్ ఏకైక కుమార్తె. హక్‌కు ఏం చేయాలో తోచలేదు. అతడు సలీమాను ప్రేమించాడు. కానీ జీవితంలో తన కలలను సఫలం చేసుకోవడానికి అతను ప్రేమను వైజ్ఞానిక దృష్టితో పరిశీలించాడు. చివరకు అతను మెహర్‌ను పెళ్లి చేసుకోవడానికి నిశ్చయించుకున్నాడు. నిజానికి అది కేవలం స్వార్థం. కానీ అతను సంకోచించలేదు. వివాహానికి తేదీ నిశ్చయించబడింది. కానీ ఆ తేదికి వారం రోజులముందు ఊహించని ప్రమాదం జరిగింది. మహ్మద్‌హక్ ప్రయోగశాలలో పనిచేస్తుండగా అకస్మాత్తుగా ప్రేలుడు వల్ల యాసిడ్ అతని ముఖంమీద పడింది. అతని రెండుకళ్లూ పోయాయి. అంతేకాకుండా ఇక వజ్రాలను తయారుచేసే ఆశకూడా లేకుండా పోయింది.



హక్ భవిష్యత్తు అందకారంగా మారిపోయింది. అతని ఆశలు విఫలమయ్యాయి. కానీ సలీమా మాత్రం అతణ్ణి విడిచిపెట్టలేదు. ఆ యువతి, అతని కాళ్లమీద పడి "నన్ను స్వీకరించండి. నేను ఎన్నటికీ మిమ్మల్ని విడిచిపెట్టను. జీవితాంతం మీకు సేవ చేస్తూ బతికేందుకు అనుమతించండి" అని ప్రార్థించింది.

మహమ్మద్ హక్ వెక్కి వెక్కి ఏడ్చాడు. అతను సలీమాను కౌగిలిలోకి తీసుకుని, "సలీమా! ఈ నీచుణ్ణి, స్వార్థపరుణ్ణి క్షమించు. ప్రేమ ఇంత బలీయమైనదని నాకు తెలియదు" అన్నాడు. మెహర్‌తో జరగాల్సిన రోజునే అతని పెళ్లి సలీమాతో జరిగిపోయింది. కొంతకాలం తరువాత సలీమాకు ముంబాయిలోనే ఒక ముస్లిం బాలికా పాఠశాలలో కుట్లు నేర్పే టీచరు ఉద్యోగం దొరికింది. హక్ తన ప్రయోగశాలను అమ్మివేశాడు. ప్రయోగశాలను అమ్మగా వచ్చిన డబ్బు తీసుకుని ఇద్దరూ ముంబాయి వచ్చారు. ఆరు సంవత్సరాల వరకూ వాళ్లు ముంబాయిలో ఉన్నారు. అప్పుడే నేను అక్కడకు వెళ్లాను. నేను వాళ్ల పక్కగదిలో ఉండేవాడిని. సలీమా పదిగంటలకు స్కూలుకు వెళ్లేది. నాకు చాలాకాలం వాళ్లతో పరిచయం లేదు. ఒక రోజున నేను హక్ దగ్గరకు వెళ్లాను. అతనికి నా పట్ల సద్భావం ఉన్నట్టు అనిపించింది. మేం ఇద్దరం స్నేహితులమయ్యాం. అతను అనేక సార్లు తన కథ నాకు వినిపించాడు. సలీమా అతనిని దేవుడిలా ఆరాధిస్తున్నట్టు అనిపించింది.

ఒకరోజున నేను హక్‌ను మీరు అంధుల స్కూల్లో ఏదైనా ఉద్యోగం దొరుకుతుందేమో ప్రయత్నించరాదా? అని అడిగాను. అతను ఇలా అన్నాడు— "మేం ఇద్దరం సుఖంగా బతకడానికి కావలసిన డబ్బు సలీమా సంపాదిస్తుంది. ఎక్కువ డబ్బు సంపాదించాలన్న కోరిక నాకు లేదు. ఈ రకమైన దురాశ వల్లే భగవంతుడు నాకీ శాపం ఇచ్చాడు. నేను ప్రస్తుతం వేదాంతం, సాహిత్యం వీటిపై అభిరుచి పెంచుకుంటున్నాను. సలీమా నాకు మంచి కవితలు వినిపిస్తుంది."

సలీమా నన్ను సోదరుడిలా ఆదరించేది. మేం ఒక కుటుంబంలోని సభ్యుల మాదిరిగా కలిసిమెలసి ఉండేవాళ్లం. ఆరు నెలలు గడిచాయి. ఒకరోజున హక్‌కు కొద్దిగా జ్వరం వచ్చింది. అతను పట్టించుకోలేదు. జ్వరం నెమ్మదిగా ఎక్కువయింది. వారం రోజులకు జ్వరం భయంకరమైన టైఫాయిడ్‌గా మారింది. నేను డాక్టర్‌ను తీసుకువచ్చాను.

## మాధురి చంద్రముఖా?



సంజయ్ అంటే హీరో కాదు. దర్శకుడు సంజయ్ లీలా భన్సాలి 'హమ్ దిల్ దేచుకే సనమ్' ఫేమ్. అతనికెప్పుడూ మాధురితో చిత్రం తీయాలని ఉండేది. ఇప్పుడూ ఉంది. కానీ ఎలా, మాధురి పెళ్ళయిపోయిందిగా! "నేనెప్పుడు మాధురితో చిత్రం సంకల్పించినా ఏవో అంటాకాలొచ్చి ఆగిపోతుండేది. ఆమె పెళ్ళి సంగతి పేపర్లలో చదవగానే కాస్త బాధపడ్డాను. అందుకు కారణం నా కల ఎన్నటికీ సాకారం కాదేమోనన్న భయం.. కానీ అదృష్టం నావైపే ఉంది. ఆమె ఇక ఇతర చిత్రాల్లో బిజీగా ఉండే అవకాశం లేదు. గనుక, నా తరువాతి చిత్రం 'దేవదాసు'కు ఒప్పించాను. అందులో షారూఖ్ కాన్, ఐశ్వర్యారాయ్ కూడా ఉంటారు. ఆమె హీరోయిన్‌గా వేస్తుందో, చంద్రముఖిపాత్రో మీరే ఊహించండి" అంటున్నాడు సంజయ్ భన్సాలి. నిజమే! న్యూస్ వస్తేగాని మనకు మాత్రం ఆ దర్శకుని మనస్సులోని మాట ఏం తెలుస్తుంది?

అతని వైద్యంవల్ల ప్రయోజనం లేకపోయింది. సలీమా భర్తకు సేవ చేయడంకోసం స్కూలుకు సెలవు పెట్టింది. ఇద్దరు ముగ్గురు పెద్ద డాక్టర్లకు చూపించడం జరిగింది. కానీ జ్వరంమాత్రం 103 డిగ్రీలకు తగ్గలేదు. ఒక్కొక్కప్పుడు స్పృహతప్పి పడిపోయేవాడు. నేను డాక్టరు హక్‌ను ఆస్పత్రిలో జాయిన్‌చేస్తే మంచిదని సలహా ఇచ్చాను. కానీ సలీమా అంగీకరించలేదు. ఆమె ఒక నెల జీతం అడ్వాన్సుగా తీసుకుంది. కొంత అప్పు చేసింది. ఆ డబ్బు నా చేతిలో పెట్టి మీకు ఎలా నచ్చితే అలా చేయండి. ఆస్పత్రిలో మాత్రం చేర్చవద్దు అంది. మేము ఎన్ని ప్రయత్నాలు చేసినా జ్వరం మాత్రం తగ్గలేదు. సలీమా నిద్రాహారాలు మాని భర్తకు సేవ చేసింది. మరో ఐదు రోజులు గడిచాయి.

ఆ రోజు రాత్రి ఎవరో తలుపు చప్పుడు చేయడం విని ఉలిక్కిపడ్డాను. తలుపులు తెరిచేసరికి సలీమా ఉన్మాదినిలా వచ్చి మంచంమీద పడింది. నేను కంగారుగా ఏం జరిగింది? అని అడిగాను. ఆమె కొంతసేపు నావైపు వింతగా చూస్తూ ఉండిపోయింది. తరువాత నెమ్మదిగా "చెప్పనా" అని అడిగింది. నాకు ఏమీ అర్థం కాలేదు. నేను సలీమా దగ్గరకువెళ్లి కంగారు పడకు. నీకు ఏం కావాలో చెప్పు అని అడిగాను. ఆమె నాలుగువైపులా చూసి తలదించుకుని "అయితే ఆ రహస్యం ఆయనతో చెప్పనా" అంది.

"ఏ రహస్యం? చెప్పు. హక్ ఎలాగూ జ్వరం తీవ్రతవల్ల ఏదేదో మాట్లాడుతున్నాడు. నువ్వుకూడా అలాగే మాట్లాడడం లేదుకదా?" అన్నాను.

"లేదు. నా జీవితంలో ఒక రహస్యం దాగి ఉంది. నేను నీచురాలిని. డాక్టరు రేపటికి ఆయన బతికి ఉండడం అసంభవమని చెప్పాడు. ఇప్పుడు ఆయన స్పృహలోనే ఉన్నారు. నా తప్పుకు క్షమాపణ చెప్పుకోడానికి మంచి అవకాశం. నాకు అంతా అయోమయంగా ఉంది. నీ సలహా కావాలి. ఆ రహస్యం చెప్పి క్షమాపణ కోరమంటావా?"

"ఏమిటా రహస్యం?" అని అడిగాను

ఆమె దెయ్యం పట్టిన దానిలా నావైపు చూస్తూ ఇలా అంది. "ఆ రహస్యం వింటావా? నేను దెయ్యాన్ని. ఆయన కళ్లు కప్పాను. ప్రయోగశాలలో ప్రవేశించి ప్లేగుకు సంబంధించిన రసాయనిక వస్తువులు టెస్ట్‌ట్యూబ్‌లో వేశాను. నాకు ఆయన మెహర్‌ను వివాహం చేసుకోవడం ఇష్టంలేదు. అందుచేత ఆయనను మోసం చేశాను. నేను ఆయన రాసిన పుస్తకం చదివి ఈ ప్రయోగానికి సంబంధించిన వివరాలు తెలుసుకున్నాను. కానీ ఈ రహస్యం ఆయనకు తెలియదు. ఇక ఆయన బ్రతకరు. అంతిమ సమయంలో ఈ రహస్యం ఆయనకు చెప్పమంటావా? నాకు వెంటనే సలహా చెప్పు. ఆయన మేలుకుంటున్నారు. అదిగో ఆయన నన్ను పిలుస్తున్నారు" అంది.

నేను ఒక్క నిముషం ఆలోచిస్తూ ఉండిపోయాను. సలీమాతో ఇలా అన్నాను. "నువ్వు ఆ రహస్యాన్ని అలాగే ఉండిపోనీ. అతన్ని విశ్రాంతిగా తనువు చాలించనీ" అన్నాను.

"అలాగే నువ్వు చెప్పినట్టే వింటాను." అని సలీమా గదిలోనుంచి పరుగుతీసింది. నేను ఆమె వెంట బయలుదేరాను. ఆమె హక్ మంచం దగ్గరకు వెళ్లింది.

ఆమె అడుగుల చప్పుడు విని ఆరోగ్యవంతుడిలా హక్ గర్జించాడు." సలీమా! నన్ను అంటకు. కులటా... దూరంగా ఉండు. ఇంతసేపూ నువ్వు ఎక్కడ ఉన్నావు? ఆ నీచుడి గదిలోనా? వ్యభిచారం చేస్తున్నావన్నమాట. జీవితాంతం నన్ను ఇలాగే మోసంచేసి ఉంటావు. చివరి క్షణాల్లో నాకు తెలిసింది. భగవాన్! ఒక గంటముందే నన్ను ఎందుకు తీసుకుపోలేదు." హక్ దీర్ఘంగా నిట్టూర్చాడు. మరోసారి యోగిలా సమాధిలోకి వెళ్లిపోయాడు. సలీమా శుష్కించిన పెదవులనుండి "భగవంతుడు నాకు శిక్ష విధించాడు" అన్న మాటలు వెలువడ్డాయి. మరునాడు హక్‌ను శ్మశానంలో పాతిపెట్టాం. ఆ తరువాత సలీమా ఎక్కడకు పోయిందీ నాకు తెలియదు. ఇప్పుడు చెప్పు. సలీమా ప్రేమను నువ్వు ఏమంటావు? ఇది ప్రేమా, త్యాగమా, స్వార్థమా?" అన్నాడు రాజన్.

రాజన్ ప్రశ్నలకు నేను జవాబు చెప్పలేదు. చీకటి పడింది. పార్కు మూసివేసే సమయం. అందుకు సూచనగా గంట మోగింది. మేం లేచి మౌనంగా తూర్పుదిశగా వచ్చాం. అప్పుడు మేం మాట్లాడుకుంటూ పోతున్న ముసలివాడినీ, అతని భార్యనూ చూశాం. వెళ్లిపోతున్న ఆమె ముఖంవంక చూసి నేను ఆలోచనలో పడ్డాను. ఆమె ఈ ముసలివాడిని ప్రేమించడంలో ఏమైనా రహస్యం ఉందా అని?

## ప్రతిభను ముందే గమనించా...

నేను ముందే గమనించాను. 'ఇరువర్' (ఇద్దరు) చిత్రంలోనే ఐశ్వర్యను చూసి ఆమెలో వెలికి తీయవలసిన ప్రతిభ దాగిఉందని గ్రహించాను. 'తాల్' చిత్రానికి ఆమెను హీరోయిన్‌గా తీసుకోగానే నాకు మతి భ్రమించిందనుకున్నారుగానీ, చిత్రం హిట్టయ్యాక అందరూ పొగిడేవారే! ఆమెకు టెర్రిఫిక్ బాడీలాంగ్వేజ్ ఉంది. పైగా మనీషా కొయిరాలా, మహిమా చౌదరి— వీరికన్నా అందంగా డ్యాన్సులు చేయగలనటి ఐశ్వర్య. మంచి కథ కోసం చూస్తున్నాను. దొరకగానే మళ్ళీ మంచి చిత్రాన్నొకదాన్ని తీస్తా" అంటున్నారు ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సుభాష్‌ఘై. 1999 ముగిసేసరికి వరుసగా పది హిట్లు మిలినియమ్ దర్శకుడుగా ఘైనందరూ ప్రశంసించారు. ప్రతిభకెక్కడైనా ప్రశంసలు మామూలే!

